## రైతులకు ఉత్తమ సేవలు అందించాలి



2 లో


# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 30 జులై, 2025 | పేజీలు :08


# ఓపెన్ చదువు.. భవితకు వెలుగు

- ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం
- ఈ నెల 31వ తేదీవరకు అవకాశం
- విద్యకు దూరమైన వారికి ప్రయోజనం
- జిల్లాలో 20 ఓపెన్ ఇంటర్, పదో తరగతి అధ్యాయన కేంద్రాలు



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్:** డ్రైవింగ్ లైసెన్సు పొందాలన్నా, ప్రభుత్వ పథకాల్లో లబ్దిపొందాలన్నా కనీసం పదో తరగతి ఉత్తీర్ణత అడుగుతున్నారు. నాడు కొన్ని కారణాలతో చదువు మధ్యలో ఆపేసినవారికి ప్రభుత్వం సార్వత్రిక విధానం (దూరవిద్య) ద్వారా చదివేందుకు అవకాశం కల్పిస్తోంది. పదోతరగతి, ఇంటర్‌లో ప్రవేశాలు ప్రారంభం అయ్యాయి. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో పదో తరగతి ,ఇంటర్ కోసం 20 అధ్యాయన కేంద్రాలు ఏర్పాటు చేశారు. దూరవిద్య ద్వారా ఎస్ఎస్‌సి, ఇంటర్ చదివే అవకాశం ఉన్నా చాలా మందికి అవగాహన లేక దూరంగా ఉంటున్నారు. ఇందులో ఉత్తీర్ణులైనవారికి సార్వత్రిక విద్యాపీఠం వారు సర్టిఫిట్లు అందజేస్తారు. 2025 26 సంవత్సరానికి అపరాద రుసుం లేకుండా జూలై 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

**జిల్లాలో 20 ఓపెన్ ఇంటర్, టెన్త్ అధ్యాన కేంద్రాలు...**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఓపెన్ ఇంటర్, టెన్త్ చదివేందుకు 20 అధ్యాయన కేంద్రాలను ఏర్పాటు చేశారు. జడ్‌పిఎస్ఎస్ జైనూర్, జడ్‌పిఎస్ఎస్ లింగాపూర్, జడ్‌పిఎస్ఎస్ తిర్యాణి, జడ్‌పిఎస్ఎస్ రెబ్బెన, జడ్‌పిఎస్ఎస్ (గల్స్) ఆసిఫాబాద్, జడ్‌పిఎస్ఎస్ జన్కాపూర్ (ఆసిఫాబాద్), జడ్‌పిఎస్ఎస్ (బాయ్స్) ఆసిఫాబాద్, జడ్‌పిఎస్ఎస్ ఉర్దూ మీడియం ఆసిఫాబాద్, జడ్‌పిఎస్ఎస్ కెరమెరి, జడ్‌పిఎస్ఎస్ వాంకిడి, జడ్‌పిఎస్ఎస్ (బాయ్స్) కాగజ్‌నగర్ సర్‌సిల్క్, అన్వర్ ఉర్దూ హైస్కూల్ కాగజ్‌నగర్, గౌట్ హైస్కూల్ (న్యూ) కాగజ్‌నగర్, జడ్‌పిఎస్ఎస్ గుండాయిపేట్ (కౌటాల), ప్రభుత్వ జూనియర్ కళాశాల కౌటాల, జడ్‌పిఎస్ఎస్ బెజ్జూర్, జడ్‌పిఎస్ఎస్ ఇట్యాల (దహెగాం), గౌట్ హైస్కూల్ (దహెగాం), జడ్‌పిఎస్ఎస్ కుంచవెల్లి , జడ్‌పిఎస్ఎస్ చేడ్వాయి పాఠశాలల్లో ఇంటర్, టెన్త్ అధ్యాయన కేంద్రాలు కొనసాగుతున్నాయి.

**సద్వినియోగం చేసుకోండి : ఉదయబాబు, జిల్లా ఇంచార్జి విద్యాధికారి, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా**

చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ విద్య వరం. గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువత సార్వత్రిక విద్యను సద్వినియోగం చేసుకోవాలి. 2025 26 విద్యా సంవత్సరానికి పది, ఇంటర్ తరగతుల నిర్వహణకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాం. ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న తర్వాత తప్పనిసరిగా దరఖాస్తు , అవసరమైన సర్టిఫికెట్లను సంబంధిత ఓపెన్ స్టడి సెంటర్‌లో అందజేయాలి.

# కలెక్టర్ సందర్శన వేళలో మార్పు

### పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** సమీకృత జిల్లా కలెక్టరేట్లో వివిధ సమస్యలపై ప్ర జ లు కలెక్టర్‌ను నేరుగా కలిసే సందర్శన వేళల్లో స్వల్ప మార్పు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నుంచి శుక్రవారంవరకు కార్యాలయ పని దినాలలో స మీకృత జిల్లా కలెక్టరేట్‌లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటలవరకు తాను అందుబాటులో ఉంటానని, వివిధ సమస్యలు, పనులు ఉన్న సందర్శకులు, ఫిర్యాదుదారులు, ప్రజలు ఆ సమయంలో నేరుగా త నను కలవొచ్చని కలెక్టర్ తెలిపారు. మిగిలిన రోజులలో అత్యవసర పరిస్థితు ల్లో పనుల కోసం అదనపు కలెక్టర్, సంబంధిత జిల్లా అధికారులను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు ప ర్యవేక్షణలో భాగంగా క్షేత్రస్థాయి తనిఖీలు అధికంగా నిర్వహిస్తున్నందున ఈ స్వల్ప మార్పు తీసుకుని వచ్చినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కు వివిధ సమస్యలపై దరఖాస్తులు సమర్పించాలనుకునే వారు విజిటింగ్ సమయంలో సమీకృత జిల్లా కలెక్టరేట్‌కు రావాలని, మిగిలిన సమయాల్లో వచ్చి, వేచి ఉండి తమ సమయాన్ని వృధా చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

### ఆపరేషన్ మహదేవ్ పహల్గమ్ ఉగ్రవాదులను

# మట్టుబెట్టిన భారత సైన్యం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా.బోగ శ్రావణి



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** భారత దేశ సార్వబౌమాధికారం దేశ ప్రజల ప్రాణాలపై దాడి చేస్తే ప్రతిస్పందన శివుడి మూడో కన్నుతో సమానమని ప్రపంచంలో ఎక్కడ ఉన్నా వారిని మట్టుబెట్టడమే నయా భారత్ యొక్క విలక్షణత అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ డా.బోగ శ్రావణి కొనియాడారు. సోమవారం ఉదయం జమ్మూ కాశ్మీర్ లోని హర్వాన్ ప్రాంతంలో నక్కిన ముగ్గురు పహల్గాం ఉగ్రవాదులను భారత సైన్యం మట్టు పెట్టడం ఆనందదాయకమని ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో ప్రపంచంలోని పేరుగన్నా అమెరికా ట్విన్ టవర్ పైన ఉగ్రదాడులను నిర్వహించిన వారిని మట్టుపెట్టడానికి అమెరికాలాంటి అగ్రరాజ్యానికి దశాబ్దాల కాలం పట్టిందని కానీ నేటి భారత ప్రధాని మోడీ గారి నేతృత్వంలో పహల్గాం దాడి జరిగిన కొన్ని రోజుల వ్యవధిలోనే ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా మట్టుపెట్టడం జరిగిందని దానికి కొనసాగింపుగా నేడు ఆ ఉగ్రదాడిలో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చడం జరిగిందని ఇది భారతీయ పౌరులుగా మనందరికీ వంద దీపావళి వెయ్యి దసర పండుగలతో సమానం అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ డా.బోగ శ్రావణి హర్షం వ్యక్తం చేశారు.

# ఇసుక రీచ్‌ల కేటాయింపు



**ప్రజాపక్షం/ కరీంనగర్:** వినియోగదారుల అవసరాల నిమిత్తం జిల్లాలోని 7ఇసుక రీచ్‌ల నుంచి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇసుక రవాణకు అనుమతులను మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లో డిస్ట్రిక్ లెవల్ సాండ్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల అవసరాల నిమిత్తం ఊటూరు2,ఊటూరు1, చల్లూరు,మల్లారెడ్డి పల్లి,కోర్కల్, కొండపాక, పోతిరెడ్డిపల్లి రీచ్ లను కేటాయించినట్లు పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా మల్యాల, పెగడపల్లి మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ అవసరాలకు రామడుగు మండలం మోతేలోని ఇసుక రీచ్ నుంచి15000 మెట్రిక్ టన్నుల ఇసుక తీసుకునేందుకు అనుమతించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో మహేశ్వర్, మైనింగ్ ఏడి రాఘవరెడ్డి, ఈఈలు బలరామయ్య,రవీంద్ర కిషన్,జిల్లా ఇరిగేషన్ అధికారి జగన్‌జిలా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జియాలాజిస్టు ప్రసన్నకరణం తదితరుల పాల్గొన్నారు.

# సుందరయ్య నగర్ అర్బన్ పిహెచ్‌సిలో ఆకస్మిక తనిఖీ

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల:** ప్రభుత్వ దవాఖానల్లో వచ్చే రోగులకు ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.సిరిసిల్ల పట్టణంలోని సుందరయ్య నగర్‌లో ఉన్న అర్బన్ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలో ఆయా వార్డులు, రికార్డులు, మందులను పరిశీలించా రు. అనంతరం ఆసుపత్రికి వచ్చిన ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. వైద్య సేవలు ఎలా అందుతున్నాయో వి వరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణలో గల సీ.సీ. కెమెరా ఊడిపోవడం గమనించి వాటిని సరి చేయాలని ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో గడ్డి, పి చ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేయించాలని సూచించారు.ఈ సంద ర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లా డారు. దవాఖానకు వ చ్చే వారికి వ్యక్తిగత, పరి సరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించా లని సూచించారు. జ్వ రం, ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తితే ప్రభుత్వ వైద్య సేవలు పొందాలని సూచించారు.

## దాతలు చేయూతనందించండి



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** అసలే నిరుపేద కుటుంబం దానికి తోడు అనారోగ్యం పాలై ఆ కుటుం బాన్ని దీన పరిస్థితికి చేరేలా చేసింది విధి. వివరా ల్లోకి వెళితే మల్లాపూర్ మండలంలోని గొర్రెపల్లి గ్రామానికి చెందిన బోడ నవీన్ అనే యువకుడు గల్ఫ్ దేశం వెళ్లి అనారోగ్యం పాలై స్వగ్రామానికి వచ్చాడు. తీవ్ర అనారోగ్యంతో ఉన్న నవీన్ హైదరా బాద్‌లోని ఓ ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరగా మెదడులో రక్తం గడ్డ కట్టిందని పరేషన్ చేయాలంటే ఐదు లక్షలకు పైగా ఖర్చు అవుతుం దని డాక్టర్లు తెలపడంతో దాతలు చేయూ త అందించాలని కుటుంబసభ్యులు వేడుకుంటు న్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి ఉండ డంతో దాతలు విశాల హృదయంతో ముందుకు వచ్చి 8328068666, 8978895490 నెంబ ర్లకు ఆర్థిక సహాయం అందించి నవీన్‌కు అండగా నిలవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# రైతులకు ఉత్తమ సేవలు అందించాలి

## 40 మందికి ఇన్‌పుట్ డీలర్లకు సర్టిఫికెట్ల పంపిణీ, అభినందన

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ఇన్‌పుట్ డీలర్ల డిప్లొమా కోర్సు పూర్తి చేసుకున్న అభ్యర్థులు రైతులకు ఉత్తమ సేవలు అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఇన్‌పుట్ డీలర్ల డిప్లొమా కోర్సు పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ సర్వీస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్ల (డీఏఈఎస్ఐ ) కోర్సు జిల్లాలోని 40 మంది అభ్య ర్థులు పూర్తి చేసుకోగా, వారికి జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం సర్టిఫికెట్లు పంపిణీ చేసి, అభినందిం చారు. డీఏఈఎస్ఐ కోర్సు, లేదా ఇన్‌పుట్ డీలర్ల కోసం డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్, వ్యవ సాయంలో ఇన్‌పుట్ డీలర్ల సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఒక సంవత్సరం డిప్లొమా ప్రో గ్రామ్ రూపొందించి, ఎస్ఏఎంఈటీఐ వారి నుంచి శా స్త్రవేత్తలు, అర్హత కలిగిన నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణా అందించారు. నేల ఆరోగ్య నిర్వహణ: వ్యవసాయ ఉత్పాదకతలో నేల ఆరోగ్యం దాని ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం, ఇంటిగ్రేటెడ్ తెగులు నిర్వహణ పద్ధతులను నేర్చుకోవడం, వ్యవసాయ పనిముట్లు పరి కరాలు: యంత్రాలపై పరిచయం, విస్తరణ విధానాలు పద్ధతులు: రైతులతో సమర్థవంతంగా సంభాషించడానికి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, విత్తన ఉత్పత్తి నిర్వ హణను అర్థం చేసుకోవడం, నీటిపారుదల పద్ధతులను నేర్చుకోవడంపై శిక్షణ అందించారు. ఈ కోర్సు విజయ వంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేసి, రైతులకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ గోశాలలో వనమహోత్సవం



**ప్రజాపక్షం/ వేములవాడ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవం లో భాగంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధి లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడకు సంబంధించిన దేవస్థానం గోశాలలో మంగళవారం చెట్లు నాటే కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీని వాస్, జిల్లా కలెక్టర్ శ్రీ సందీప్ కుమార్ ఝా.ముఖ్య అతిథులుగా విచ్చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వనమహో త్సవం అట్టహాసంగా జరుగుతుందని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెట్లు నాటడం మాత్రమే కాకుండా వాటిని పరిరక్షించు కోవాలని మరియు గోశాలలో స్వామి వారికి ఇష్టమైన కధంబ చెట్లను నాటడం జరిగిందని తెలిపారు. అదే విధంగా గోషాలను సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ లో గోషాలను ఆధునికరించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో ఆధునిక గోశాల నిర్మాణానికి కేబినెట్లో ఆమోదం తెలపడం జరిగిందని,ఇప్పటికే 50 ఎక రాల్లో భూసేకరణ చేసి జిల్లా కలెక్టర్ ద్వారా పంపినట్లు తెలిపారు. రాజన్న ఆలయ మరియు పట్టణ అభివృద్ధి చేస్తున్నామని, ముఖ్యమంత్రి స్వయంగా ఆలయ అభి వృద్ధి పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్ర గిరి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, ఆలయ కార్యనిర్వహణాధికారి రాధా బాయి, ఆలయ యూనియన్ అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్ మరియు ఇతర ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో మంగళ వారం భక్తులు ఘనంగా నాగుల పంచమి వేడుకలు జరుపుకున్నారు .వేకువ జాము నుంచే పిల్లలు పెద్దలు అందరూ తలార స్నాన మాచరించి ,నూతన వస్త్రాలు ధరించి మహిళలు కుటుంబ సమేతంగా పుట్టలు ,ఆల యాల దగ్గరికి వెళ్లి పసుపు ,కుంకుమ చల్లి కొబ్బరికా యలు కొట్టి నాగదేవత పూజలు చేశారు.అదేవిధంగా పుట్టలలో నాగదేవతకు ఇష్టమైన చిమ్మిలి,చలి మిడి,అరటి పళ్ళు పుట్టలో పాలు పోసి నాగమ్మ తల్లి ఇంటిల్లి పాదిని చల్లగా చూడు తల్లి అంటూ వేడుకు న్నారు .పాడి పంటలు సమృద్ధిగా పండేలా ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేలా దీవించు తల్లి అంటూ నాగమ్మను వేడుకున్నారు .వెంగలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బలభక్తుల అనిత కిషన్ నాగుల పంచమి సందర్భంగా పుట్టలో పాలు పోసి మొక్కలు చెల్లించుకున్నారు .ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలా డాయి .మండలమంతా పంచమి వేడుకలతో పండుగ వాతావరణం నెలకొంది . ఈ కార్యక్రమంలో పురోహి తులు ,దేవస్థాన అభివృద్ధి కమిటీ సభ్యులు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

**వేములవాడ:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన భీమేశ్వర స్వామి ఆల యంలో నాగుల పంచమి సందర్భంగా వందలాదిగా సుహాసినిలు క్యూ లైన్ లో నిలబడి పుట్టలో పాలు పోసి భక్తిని చాటుకున్నారు. శ్రావణమాసంలో వచ్చే నాగ పంచమి రోజున నాగ దేవతలను పూజిస్తే నాగదే వత అనుగ్రహం పొందడమే కాకుండా అనేక రకాల దోషాల నుండి విముక్తి లభిస్తుందని భక్తుల విశ్వాసం. ముఖ్యంగా ఎవరి జాతకంలోనైనా కాల సర్ప దోషం ఉంటే నాగ పంచమి పూజను నియమ నిష్టలతో చేస్తే రాహుకేతువుల చెడు ప్రభావం తగ్గుతుందని పూజలు నిర్వహిస్తారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

## వాట్సప్ మెసేజ్‌కు స్పందించిన గ్రామస్థులు

**ప్రజాపక్షం / ధర్మపురి :** ధర్మపురి మండలం జైనా గ్రామంలో గత నెల జరిగిన రోడ్డు ప్రమాదంలో దమ్మన్నపేటకు చెందిన దూడ శైలజ అనే మహిళ మరణించగా తన భర్త దూడ సత్తయ్యతో పాటు తమ కూతురుకు తీవ్రగాయాలు కాగా బాధిత కుటుంబా నికి దమ్మన్నపేట గ్రామస్థులు కలిసి రూ.లు 2.07లక్షల సాయం అందించి అండగా నిలిచారు. వివరాలు ఇలా ఉన్నాయి. దమ్మన్న పేట గ్రా మానికి చెందిన దూడ సత్తయ్య గ్రామపంచాయతీ కార్మి కుడిగా ప ని చేస్తుండగా గత నెల జరిగిన రోడ్డు ప్రమాదంలో తన భార్య శైల జ మృతి చెందగా తనకు, తన చిన్న కూతూరుకు తీవ్ర గాయాలు అయినాయి. బాధిత కుటుంబానికి సాయం అందించా లనే ఉద్దేశ్యంతో దమ్మన్నపేట గ్రామానికి చెందిన అల్లకొండ భూమేష్ అనే యువకుడు గత నెల మన ఊరు దమ్మన్నపేట వా ట్సప్ గ్రూప్‌లో మెసెజ్ చేసి సాయం అందించాలని కోరాడు. వాట్సప్ గ్రూపులో ఉన్న గ్రామస్తులు స్పందించి రూ.లు 2.07 లక్షలు సాయం అందించారు. వాటిలో సత్తయ్య కూతుళ్లపేరుతో బ్యాంక్‌లో రూ.లు 2లక్ష లు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించగా డిపా జిట్ బాండ్లతో పాటు రూ. లు 7వేల నగదును స్థానిక ఎస్సై ఉదయ్ కుమార్ మంగళవారం సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ కలిసి పంపిణీ చేశారు.

# అసంక్రమిత వ్యాధుల పట్ల అప్రమతం

## జిల్లా వైద్య సమన్వయాధికారి పెంచలయ్య



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :**అసంక్రమిత వ్యాధుల పట్ల అప్రమ త్తంగా ఉండాలని రాజన్నసిరిసిల్లా జిల్లా వైద్య సమన్వయాధికారి పెంచలయ్య అన్నారు.మంగళవారం సామజిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు.హజరు రిజిస్టార్‌ను పరిశీలించారు. దవాఖానలో ఓపీ ఎంత వస్తుందో అడిగితెలుసుకున్నారు.వైద్యసేవ లపై ఆరోగ్యసిబ్బందిని ప్రసంశించారు.ఫార్మసి సేవలను,ల్యాబ్‌ను పరిశీలించారు.వైద్య మంచిగా అందుతుందో లేదోనని రోగులను అడిగి తెలుసుకున్నారు.వైద్యసేవలు మెరుగ్గా ఉండాలని సూచిం చారు.మెడికల్ సుపరిండెంట్ డాక్టర్ రఘు,వైద్యులు ప్రదీప్‌కు మార్,డాక్టర్ ఓంకార్,జూనియర్ అసిస్టెంట్లు,అడ్మినిస్ట్రేటివ్ అధి కారి నాగరాజు,వినయ్,రంజిత్ నర్సింగ్ సిబ్బంది వెంట ఉన్నారు.

# పోలీస్‌స్టేషన్‌కు ప్రింటర్ అందజేత



**ప్రజా పక్షం/సుల్తానాబాద్ :** ఇటీవల నూతనంగా ఏర్పాటైన ఎలి గేడు పోలీస్ స్టేషన్ కు మంగళవారం ఎలిగేడు మండల కేంద్రం లోని శ్రీ రాఘవేంద్ర ఫర్టిలైజర్స్ వారు ప్రింటర్ ను ఎస్సై టి సత్య నారాయణ కు అందజేశారు. స్టేషన్ అవసరాల నిమిత్తం ప్రింటర్ అందజేయడం అభినందనీయమని ఎస్సై సత్యనారాయణ అన్నా రు. రాఘవేంద్ర ఫర్టిలైజర్ ప్రొప్రైటర్ కేశెట్టి రాఘవేంద్ర,ఆర్యవైశ్య మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి సతీష్ బాబు, ఫర్టిలైజర్ సిబ్బంది వెంకట్ రెడ్డి, శ్రావణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ కూల్చివేతపై విచారణ

**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** మండలంలోని గోధూరు గ్రా మంలో మాజీ ఉప సర్పంచ్ తాటికొండ రవి అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా డ్రైనేజి కూల్చి వేశాడు. దీనిపై అదే గ్రామా నికి చెందిన సంజీవ్ ఇంచార్జీ ఎంపిడివో రామకృష్ణకు పిర్యాదు చేయగా ఆయన ఆదేశాల మేరకు ఎంపిఓ రామకృష్ణ మంగళ వారం గ్రామంలో విచారణ చేపట్టాడు. తాటికొండ రవి తన నూతన గృహ నిర్మాణం కోసం అడ్డుగా ఉన్న గ్రామపంచాయతీ నిధులతో నిర్మించిన డ్రైనేజిని ఎలాంటి అనుమతులు లేకుండా కూల్చివేసినట్లు తేలడంతో యధా విదంగా డ్రైనేజి నిర్మాణం చేప ట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఎంపివో రామకృష్ణ వెంట గోధూరు గ్రామ కార్యదర్శి మహమ్మద్ ఆర్షద్ కారోబార్ దాసరి దేవేందర్ తదితరులు ఉన్నారు.

# పొన్నం మాటలు బాధ్యతారాహిత్యం

బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు
ఎర్రబెల్లి సంపత్‌రావు



**ప్రజాపక్షం/జమ్మికుంట:** రైతులకు కావాల్సిన ఎరువులను సకాలంలో అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు విమర్శించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తమకేమీ సంబంధం లేదన్నట్లుగా కేంద్ర ప్రభుత్వం సరైనటువంటి ఎరువులు రాష్ట్రానికి ఇవ్వడం లేదని అబద్దాలు చెప్పడం అతని బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో వచ్చిన తర్వాత రైతులను పూర్తిగా గాలికి వదిలేసిందని ఆరోపించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి రాష్ట్రంలో రైతులు వేసే పంటల వివరాలు, వాటికి కావాల్సిన ఎరువుల విషయంలో ఒక నివేదిక తయారు చేసుకుని దాని ఆదారంగా ఎరువులు తెప్పించి రైతులను ఆదుకోవడానికి ప్రయత్నించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నం చేయకపోవడం కారణంగానే రైతులు ఎరువుల కోసం ఇబ్బంది పడాల్సి వస్తోందన్నారు. ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి ఎరువుల కొరత లేదని చెప్పడం అసమర్ధ పాలనకు నిదర్శనమన్నారు. ఇప్పటికైనా ఎరువులను అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## ప్రతి ఒక్కరూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు విధిగా చేసుకోవాలి

కరీంనగర్ అడిషనల్ డిఎంహెచ్ఒ
డా.సుధారాజేంద్ర

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఐసిటిసి విభాగం పాల్గొని హెచ్ఐవి, హెపటైటిస్ బి వంటి పరీక్షలు చేసి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆరోగ్య శాఖ సిబ్బంది బిపి, షుగర్, టిబి, మలేరియా, డెంగ్యూ పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ శిబిరాన్ని అడిషినల్ డిఎంహెచ్‌వో డాక్టర్ సుధా రాజేంద్ర సందర్శించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని, సమగ్ర వ్యాది నిర్ధారణ పరీక్షలు విధిగా చేసుకోవాలన్నారు. వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాజేష్, ఎంఎల్‌హెచ్‌పి డా.బిందు, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్‌వైజర్లు అరుణ, దేవేందర్‌రెడ్డి, ఐసిటిసి కౌన్సిలర్ మహిపాల్, ల్యాబ్ టెక్నీషియన్ ఇబ్రహీం, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్‌ఎం వాణి తదితరులున్నారు.

## ముకాస సంఘ నాయకులకు సన్మానం

**ప్రజాపక్షం/జమ్మికుంట:**మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొనగంటి మల్లయ్య, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు ఏబూసి శ్రీనివాస్‌లను మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామ మున్నూరు కాపు సన్మిత్ర ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆద్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మిత్ర సంక్షేమ సంఘం సభ్యులు మర్రి అవినాష్, డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఏబూసి శ్రీనివాస్, పొనగంటి సంపత్, ఏబూసి శ్రీనివాస్ (విద్యోదయ), వేల్పుల రాజేందర్, ఏబూసి సతీష్, ఉడుగుల సంపత్, బోనగిరి సారయ్య తదితరులున్నారు.

## గడ్డి మందు తాగి వృద్ధుడి ఆత్మహత్య

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూర్ గ్రామానికి చెందిన కసాడి బుచ్చయ్య (57)గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు .ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం కసాడి బుచ్చయ్య గత కొంతకాలంగా షుగర్ ,ఫిట్స్ వ్యాధితో బాధపడుతున్నాడు .హాస్పిటల్ లు తిరిగిన వ్యాధి నయం కాకపోయేసరికి తాగుడుకు బానిసై ఈనెల 20న తన ఇంటిలో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా గమనించిన కుటుంబ సభ్యులు బుచ్చయ్యను ఆసుపత్రిలో చేర్పించగా సోమవారం ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య కసాడి పోచవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఆర్‌ఒబి బ్రిడ్జి పనుల్లో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి

సమస్యను పరిష్కరించాలని బిజెపి
ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** రాష్ట్ర ప్రభుత్వం రైల్వే ఓవర్ బ్రిడ్జికు కాన్కరెన్స్ రిపోర్ట్ ఇవ్వకుండా భూసేకరణ విషయంలో తీవ్ర జాప్యం చేయడంతోనే పనులు ముందుకు సాగడం లేదని బిజెపి నేత, మాజీ మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్‌లో మంగళవారం బిజెపి శ్రేణులతో కలిసి రైల్వే ఓవర్ బ్రిడ్జి భూసేకరణ సమస్యను వెంటనే పరిష్కరించి వంతెన పనులు కొనసాగించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం సమర్పించారు. ఈ సంధర్బంగా సునీల్‌రావు మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్ తీగలగుట్టపల్లి ఆర్‌వోబి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. భూసేకరణలో జాప్యం చేస్తూ ఓఆర్‌వోబి అభివృద్ధి పనులు ముందుకు సాగకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తుందన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో కేంద్ర ప్రభుత్వం ద్వారా సేతు బంధన్ ప్రాజెక్టులో తీగలగుట్టపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి సాంక్షన్ చేయించి 154 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసి గతంలోనే పనులను ప్రారంభం చేయించారన్నారు. కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్‌వోబి నిర్మాణంలో కీలకమైన భూసేకరణ విషయాన్ని పట్టింపు చేయడం లేదన్నారు. గతంలో 150 ఫీట్ల వెడల్పుతో ప్రతిపాదించిన ఆర్‌వోబి సర్వీస్ రోడ్డు నేడు 125 ఫీట్లకు కుదించి రాష్ట్ర ప్రభుత్వం దానికి సంబందించిన కాన్కరెన్స్ రిపోర్టు ఇవ్వకపోవడంతో భూసేకరణలో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో నగర ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. భూసేకరణ సమస్యను పరిష్కరించి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి మాజీ కార్పోరేటర్లు గుగ్గిల్లపు రమేష్, కొలగాని శ్రీనివాస్, కాసర్ల ఆనంద్, చొప్పరి జయశ్రీ, అనూప్ కుమార్, లెక్కల స్వప్న వేణు, బిజెపి నాయకులు గాయత్రి, చాడ ఆనంద్, లడ్డు ముందడా, నాంపల్లి శ్రీనివాస్, ఆవుదుర్తి శ్రీనివాస్, బండారి అంజి, రాజు, కన్నం శ్రీనివాస్, రాజ్ ప్రభాకర్, రమేష్, నవీన్, కుమార్, శ్రావణ్ తదితరులున్నారు.

## గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సాహించాలి

మాజీ ఎంపిటిసి సభ్యుడు
గోవిందుల లావణ్య జలపతి



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని రాష్ట్ర ,జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సాహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ ఎంపీటీసీ గోవిందుల లావణ్య జలపతి అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లక్ష్మీ పూర్ గ్రామానికి చెందిన చేపూరి మోక్షిత ఈ నెల 25 న హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలో మెరుగైన ప్రదర్శన కనబరిచి కాంస్య పతకం గెలిచిన చేపూరి మోక్షిత ను మంగళవారం మాజీ ఎంపీటీసీ గోవిందుల లావణ్య జలపతి అభినందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు నిరుపేద కుటుంబానికి చెందిన మోక్షిత రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరచడం అభినందనీయం అన్నారు. గ్రామీణ స్థా యిలో ఎంతో మంది క్రీ డాకారుల్లో ప్రతిభ దాగి ఉన్నదని సదుపయాలు లేక వెనకబడుతున్నారని గ్రామీణ స్థాయి క్రీడాకారులకు ప్రభుత్వం సహా య సహకారాలు అంది స్తే జాతీయ స్థాయి అకాడమీకి మించిన ఫలితాలు తీసుకు వస్తారని క్రీడాకారులకు గ్రామీణ స్థాయిలో సరైన శిక్షణ లేకపోవడంతో క్రీడాకారులు వెనక బడుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర స్థాయిలో పథకం గెలిచిన మోక్షిత ఆమె తన విజయానికి గ్రామీణ స్థాయి క్రీడాకారులకు ఉచిత శిక్షణ ఇస్తున్న కోచ్ మహేందర్ పటేల్ కి కృతజ్ఞతలు తెలిపారు. విజయం సాధించిన క్రీడాకారిణిని జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ గువ్వా శ్రీనివాస్ డి వై ఎస్ ఓ రవికుమార్,బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి,అసోసియేషన్ సభ్యులు రాజు రాజేందర్ సీనియర్ జాతీయ స్థాయి క్రీడాకారిని సోనియా అభినందించారు.

## గంజాయి ముఠాను అరెస్టు చేసిన పోలీసులు

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కరీంనగర్ పట్టణంలో చాపకింద నీరులా విస్తరిస్తున్న గంజాయి ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఇరుకుల్ల గ్రామం వద్ద ఎస్ఐ లక్కాృరెడ్డి ఆద్వర్యంలో పోలీసులు తనిఖీ చేస్తుండగా కరీంనగర్ నుంచి పెద్దపల్లి వెళ్తున్న రెండు మోటార్ సైకిళ్లపై నలుగురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. పోలీసులు పట్టుకుని వారి వద్ద తనిఖీ చేయగా రెండు మోటార్ సైకిళ్లలోని ముందు కవర్‌లో రెండు కవర్లు దొరికాయి. ఆ కవర్లలో ఉన్న గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. భద్రాచలం అవతల గల చింతూరు గ్రామ శివారులోని అడవి ప్రాంతం నుంచి గంజాయిని కొనుగోలు చేసి కరీంనగర్ రూరల్ మండలంలోని మొగ్దుంపూర్ గ్రామ శివారు, కరీంనగర్ చుట్టుపక్కల గల కాలేజీలలో అమ్మి డబ్బులు సంపాదించేందుకు నలుగురు వ్యక్తులు కుట్ర పన్నినట్లు పోలీసుల విచారణలో తేలింది. నిందితులు మొగ్దుంపూర్‌కు చెందిన బుర్ర వంశీ, దుర్గం హరికృష్ణ, సుల్తానాబాద్ మండలం పూసల గ్రామానికి చెందిన సాయి, సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన మైనర్ బాలుడిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 2.30 కిలోగ్రా గంజాయి,4మొబైల్ ఫోన్లు, రెండు మోటార్ సైకిల్స్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సిఐనిరంజన్‌రెడ్డి తెలిపారు.

## మంచినీటి బోర్లు ప్రారంభం



**ప్రజాపక్షం/గంగాధర:**కరీంనగర్ ఎంపి,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో గంగాధర మండలం మంగపేట, గోపాల్‌రావుపల్లి గ్రామాలలో ప్రజల తాగునీటి అవసరాల కోసం మంచినీటి బోర్లను ఏర్పాటు చేయగా వాటిని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ కుమార్, మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఆయా గ్రామాల ప్రజలు ఎంపి బండి సంజయ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు గుండెల్లి మల్లేశం, జిల్లా బిజెపి నాయకులు పెంచాల రాములు, మాజీ ఉపసర్పంచ్ కార్తీక్, బైరి ప్రభాకర్ రెడ్డి, సుధాకర్, బిజెవైఎం నాయకులు సుంకరి అనిల్ తదితరులున్నారు.

## మొక్కల రక్షణ అందరి బాధ్యత

ఎంపిడిఒ సామ రాంరెడ్డి




**ప్రజాపక్షం/గొల్లపల్లి :** మొక్కల ,లక్షణ రక్షణ అందరి బాధ్యత అని ఎంపీడీవో సామ రామ్ రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూర్ గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం గౌడ సంఘం ,ధర్మపురి ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈత,ఖర్జూర మొక్కలు నాటే కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులతో కలిసి గౌడ సంఘం యొక్క నాలుగు ఎకరాల భూమిలో అరు వేల ఈత ,ఖర్జూర మొక్కలు నాటారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ సంఘం సభ్యులు విరివిగా ఈత మొక్కలు నాటుకోవాలని వాటిని సంరక్షణ చేసి ఉపాధి పొందాలని సూచించారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సామ రాంరెడ్డి ,ఎక్సైజ్ ఎస్సై జమీల్ ,ఏ పీ ఓ వేణు ,టెక్నికల్ అసిస్టెంట్ రాజేందర్ ,ఫీల్డ్ అసిస్టెంట్ కాలిద్ పాషా,గౌడ సంఘం అధ్యక్షులు తాండ్ర చెన్నయ్య ,ఎక్సైజ్ శాఖ సిబ్బంది ,గౌడ సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సినారె జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/ వేములవాడ టౌన్:** డాక్టర్ సి. నారాయణ రెడ్డి 94వ జయంతిని మంగళవారం వేములవాడలో ఘనంగా నిర్వహించారు. నృత్యకళా నికేతన్ సేవా సంస్థ, సాంస్కృతిక కళాసంస్థల సమాఖ్య, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి అధ్యక్షత వహించగా. సినారె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన రాసిన ఎన్నో అద్భుతమైన సినీ గీతాలను కళాకారులు ఆలపించారు. అనంతరం యెల్ల పోశెట్టి కేక్ కట్ చేసి మిఠాయిలను కళాకారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యెల్ల పోశెట్టి, హన్మాజీపేట ముద్దుబిడ్డ డాక్టర్ సినారె కేవలం సాహిత్యంలోనే కాదు, సాంస్కృతిక రంగంలోనూ అపార ముద్ర వేసిన గొప్ప వ్యక్తి అని. ఆయన ఎంపీ నిధులతో నిర్మించిన వేములవాడ కళాభవన్ ప్రస్తుతం శిథిలావస్థకు చేరిందని. ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు, న్యాయ సలహాదారులు నేరెళ్ల తిరుమల గౌడ్, కళాకారులు కనపర్తి హనుమాన్లు, బుర్రి శంకరయ్య, మిద్దె వినీత్, దొంగరి లక్ష్మీ రాజ్యం, పుల్కం లచ్చయ్య, కాసారం లక్ష్మ ణ్, మామిళ్ళ సత్తయ్య,ఎర్ర రవిరాజు, డి.లక్ష్మ ణ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా పిఎం శ్రీస్కూల్

### జగిత్యాల జిల్లా డిఇఒ కె.రాము



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్** : జాతీయ విద్యా విధానం (ఎన్ఈపి) 2020, ఐదు సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా అఖిల్ భారతీయ శిక్షా సంఘం కార్యక్రమంలో న్యూఢిల్లీలోని భరత్ మండపంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశవ్యాప్తంగా ఎంపికైన జిల్లా ఉత్తమ పీఎం శ్రీ పాఠశాలలను కేంద్ర మంత్రి హెచ్.ఆర్.డి మినిస్టర్ ధర్మేంద్ర ప్రధాన్ మంగళవారం రోజున ఉదయం 10 గంటలకు సమయాన వీడియో కాన్ఫరెన్స్ (విసి ఆన్లైన్) లో జాతికి అంకితం చేశారు. ఉత్తమ పియం శ్రీ మోడల్ స్కూల్ గా ఎంపికైన పీఎంశ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ కండ్లపల్లి జగిత్యాల పాఠశాలను కూడా జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమన్ని ఆన్లైన్ వేదికగా ఢిల్లీలో నిర్వహించగా కార్యక్రమాన్ని పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు వీక్షించారు.ఈ సందర్భంగా పీఎం శ్రీ మోడల్ స్కూల్ కండ్లపల్లి ని జాతి అంకితం చేస్తూ శిలాఫలకాన్ని జగిత్యాల జిల్లా డీఈవో కె.రాము, పాఠశాల ప్రిన్సిపాల్ డి.సరితా దేవి ఆవిష్కరించారు. జగిత్యాల జిల్లా డీఈవో కె.రాము మాట్లాడుతూ పీఎం శ్రీ పాఠశాలలు భవిష్యత్ లో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా విద్యార్థులను సిద్ధం చేస్తాయని జగిత్యాల జిల్లా ఉత్తమ పీఎం శ్రీ స్కూల్ గా తెలంగాణ మోడల్ స్కూల్ కండ్లపల్లి (జగిత్యాల) ఎంపిక కావడం ఆనందదాయకం అని, పాఠశాల యొక్క విద్యా ప్రమాణాలు, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం, ఇతర పోటీ పరీక్షలలో విద్యార్థుల పనితీరును మెరుగ్గా ఉండడమే నిదర్శనం అని అన్నారు. స్కూల్ ఉపాధ్యాయ బృందాన్ని జగిత్యాల జిల్లా డీఈవో కె.రాము అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ నాగేష్, స్థానిక నాయకులు శేఖర్ రావు, లక్ష్మ ణ్ మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## రంగనాయక స్వామిని దర్శించుకున్న రిటైర్డ్ అడిషనల్ కలెక్టర్



**ప్రజాపక్షం /సుల్తానాబాద్** : సుల్తానాబాద్ మండలం లోని నీరుకుల్లా శ్రీ మానేటి రంగనాయక స్వామి నీ గర్రపల్లి వాస్తవ్యులు రిటైర్డ్ రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ సమిండ్ల తిరుపతి రావు పద్మావతి దంపతులు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం దేవాలయానికి చేరుకున్న వారికి పూజారులు స్వాగతం పలికారు. అనంతరం రంగనాయక స్వామి దర్శనం అర్చన అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆశీర్వచనాలు అందించారు. ఆలయ ఈవో శంకరయ్య శాలువాతో ఘనంగా సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందించారు.

## నారాయణ హైస్కూల్‌లో విద్యార్థి క్యాబినెట్ ఎన్నికలు



**ప్రజాపక్షం/కరీంనగర్ సిటీ:** నారాయణ హైస్కూల్‌లో విధ్యార్థి నేతృత్వ లక్ష్యాన్ని గుర్తించి పాఠశాలలో డెమోక్రటిక్ విలువలను పెంపొందించేందుకు క్యాబినెట్ ఎన్నికలు ఎంతో ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయని యాజమాన్యం పేర్కొంది. విధ్యార్థుల ఓట్ల ద్వారా కొత్త క్యాబినెట్ సభ్యులు ఎన్నికయ్యారు. అనంతరం కొత్తగా ఎన్నుకోబడిన సభ్యులతో ఇన్వెస్టిచర్ కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డిచే ఘనంగా నిర్వహించారు. ఎన్నికైన నూతన ప్రతినిధులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించనున్నట్లు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల జిఎం గోపాల్ రెడ్డి, డిజిఎం వెంకటరమణా రెడ్డి, ఏజిఎం చైతన్య రావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాల్గొని విజయవంతం చేశారు.

# సిపిఎస్ రద్దు చేసేంతవరకు ఉద్యమిస్తాం

### పిఆర్‌టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయిన్‌పల్లి ఆనంద్‌రావు, యాల్ల అమర్నాథ్‌రెడ్డి

**జగిత్యాల/జగిత్యాలటౌన్:** గత ఎన్నికల మేనిఫెస్టోలో ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేయాలని పిఆర్‌టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయిన్‌పల్లి ఆనంద్‌రావు, యాల్ల అమర్నాథ్‌రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బండం బాపురెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 1వరకు సిపిఎస్ రద్దు చేయని పక్షంలో 10000 మంది ఉపాధ్యాయులుతో హైదారాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ధర్నా చేపడతమన్నారు. బాపురెడ్డి క్రమశిక్షణ గల వ్యక్తి అని మూడు దశాబ్దాలపై ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసి ఎంతోమంది విద్యార్థులను ఉత్తములుగా తయారుచేసిన ఘనత బాపురెడ్డి దేనని అన్నారు. అనంతరం బాపురెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎనుగంటి వేణు, గోపాల్, ఉపాధ్యాయులు ప్రభాకర్, పద్మారాణి ఉస్మాన్, శ్రీలత, సుధారాణి, సరిత, యమున, తిరుపతి, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం వితరణ



**ప్రజాపక్షం/సుల్తానాబాద్** :సుల్తానాబాద్ మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన జెట్టి మొండయ్య ముదిరాజ్ ఇటీవల మృతిచెందగా మృతుడి కుటుంబానికి 50 కేజీల బియ్యం ను మాజీ సర్పంచ్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్ అందించారు. మంగళవారం తొగర్రాయి మాజీ సర్పంచ్ క్యాదాసి పద్మ చంద్రమౌళి లతో మృతుడి కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు.అనంతరం మొండయ్య ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# 31న గొర్రెల పెంపకందారుల మహాసభ

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్** :ఈ నెల 31న కరీంనగర్ జిల్లా కేంద్రం జగిత్యాల రోడ్డులో గల ఇందిరా ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 18వ వార్షిక అత్యవసర మహాసభ నిర్వహిస్తున్నట్లు గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి కొత్తగా ఏర్పడిన జిల్లాలకు గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్లను ఏర్పాటు, ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘం ఫిక్స్‌డ్ డిపాజిట్లను, వడ్డీ డబ్బులను జిల్లాలకు పంపిణీ చేసే ప్రక్రియను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ మహాసభ నిర్వహణకు కృషి చేసిన పెద్దపల్లి కలెక్టర్, జిల్లా పశువైద్యాధికారికి గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు సలేంద్ర రాములు యాదవ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్మార్ మల్లేష్ యాదవ్, చిలారపు పర్వతాలు యాదవ్, రాష్ట్ర కార్యదర్శులు వేల్పుల నాగరాజ్ యాదవ్, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, కాల్వ మల్లేశం యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాత రాజ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మేకల నర్సయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు బత్తిని లక్ష్మ ణ్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు. మహాసభకు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.

## రైతు కూలీలకు కవర్లు పంపిణీ



**ప్రజాపక్షం/సుల్తానాబాద్** : మండలంలోని ఐతరాజుపల్లి గ్రామంలో గర్రెపల్లి మాజీ సర్పంచ్, సుల్తానాబాద్ జెడ్పిటిసి ఆశావాహ అభ్యర్థి పడాల అజయ్ గౌడ్ సహకారం తో గ్రామం లోని రైతు కూలీలకు నాటు వేసే సమయంలో వర్షం లో తడవకుండా ఉండేందుకు కవర్లు పంపిణి నిర్వహించారు. ఐతరాజుపల్లి మాజీ వార్డు సభ్యులు మద్దీ సాయి కిషోర్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం వరి నాట్ల సీజన్ వర్షాలు కురిస్తే మహిళలకు ఇబ్బందులు ఎదురవుతాయని వాటిని దృష్టిలో ఉంచుకొని కవర్ల అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో దాసరి రమణారెడ్డి, సురేష్, తిరుపతి, ధర్మయ్య,రామకృష్ణ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులదే గెలుపు

### మండల ఎన్నికల ఇన్‌చార్జి జాడిబాల్‌రెడ్డి



**ప్రజాపక్షం/రామడుగు:**రాబోయే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులదే గెలుపు అని మండల ఎన్నికల ఇంచార్జి జాడి బాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం వెలిచాల గ్రామంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్, శక్తి కేంద్రం ఇంచార్జి ఉప్పు శ్రీనివాస్ ఆద్వర్యంలో బూత్ కమిటీ ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిధిగా మండల ఎన్నికల ఇంచార్జి జాడిబాల్ రెడ్డి , ఎంపిటిసి ఎన్నికల ఇంచార్జి,స్టేట్ కౌన్సిల్ మెంబర్ జిన్నారం విద్యాసాగర్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ బూత్ కమిటీలను పరిశీలించి పటిష్టంగా పనిచేయాలని సూచించారు. స్థానిక ఎన్నికల్లో బిజెపికి మంచి వాతావరణం ఉందని, అందుకోసం గ్రామాల్లో సర్పంచులుగా, వార్డు సభ్యులుగా, బిజెపి కార్యకర్తలుగా పోటీ చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కాడె నర్సింగమ్, బూత్ అధ్యక్షుడు వీర్ల రామచంద్రరావు, గర్వాందుల నవీన్, ముచ్చె రాజేందర్, మల్లవేని శ్రీకాంత్, సంహరన్ కార్యకర్తలు తదితరులున్నారు.

## బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు సీనియర్ సెకండరీ అనుమతి



**ప్రజాపక్షం/కరీంనగర్ సిటీ:** కరీంనగర్ బొమ్మకల్‌లో గల బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ మరొక కీలక మైలు రాయిని అధిగమించింది. సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) నుంచి సీనియర్ సెకండరీ స్కూల్ హోదా (11, 12వ తరగతుల నిర్వహనకు) అధికారిక అనుమతి లభించింది. ఈ సంధర్భంగా పాఠశాలలో ఆనందోత్సవాలతో వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సంధర్భంగా పాఠశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ అనుమతి మా విద్యార్థులకు ఇంటర్మీడియట్ స్థాయిలోనూ అత్యున్నత ప్రమాణాల విద్యను అందించే దిశగా దోహదపడుతుందన్నారు. బిర్లా ఓపెన్ మైండ్స్ పాఠశాల పట్ల తల్లిదండ్రులు చూపిస్తున్న విశ్వాసానికి ఇది మరో నిదర్శనమని చెప్పారు. పాఠశాల ప్రిన్సిపాల్ భబిత విశ్వనాథన్ మాట్లాడుతూ సీనియర్ సెకండరీ తరగతులు ప్రారంభం కావడం పాఠశాల అభివృద్దిలో కీలక ఘట్టమన్నారు. విధ్యార్థులు భావి లక్ష్యాలను అందుకునే మార్గంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మా బోధనా సిబ్బంది, మౌలిక వసతులు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సిద్దంగా ఉన్నాయని తెలిపారు. పురస్కరించుకుని పాఠశాలలోని అధ్యాపక బృందం కేక్ కట్ చేసి హర్షోత్సవాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సంధర్భంగా ఉపాధ్యాయులు, విధ్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజయాన్ని ఆనందంగా జరుపుకున్నారు.

## వరిలో సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి



**ప్రజాపక్షం/సుల్తానాబాద్** : వరిలో కలుపులో సరైన యాజమాన్య పద్ధతులు ఆదిత్య దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ ఏఈఓ రవితేజ అన్నారు. మంగళవారం మండలంలోని రేగడి మద్దికుంట గ్రామం లో క్షేత్ర సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ పంట దిగుబడి పైన కలుపు యజమాన్యం చాలా కీలకమని రైతులు సరైన యజమాన్య పద్ధతులు పాటించి కలుపును నిర్మూలించాలన్నారు. సరైన మోతాదు మేరకు మాత్రమే పంటకు నత్రజని సంబంధిత ఎరువులు వాడాలని సాగులో సలహాలకు సంబంధిత వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం

**ప్రజాపక్షం / ధర్మపురి** : ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్దిదారులు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా జరిగేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత సూచించారు. ధర్మపురి మండల కమలాకర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రగతిని మంగళవారం అదనపు కలెక్టర్ లత ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ధర్మపురి పిఏసిఎస్ పరిధిలోని యూరియా, ఎరువుల గోదాంను సందర్శించారు. రైతులకు పంపిణీ జరుగుతున్న విధానాన్ని సంబంధిత రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి తహాశీల్దార్ సుమన్, ఎంపిడివో రవీందర్ ఉన్నారు.



## పులుల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన

**ప్రజాపక్షం/ కాసిపేట :** అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా కాసిపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో మంగళవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ క్షేత్ర అధికారి పూర్ణచందర్ మాట్లాడుతూ పులి అడవి సామ్యానికి చిహ్నమని, అడవుల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో గెలుపొందని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ ఖలీల్, డిప్యూటి రేంజ్ ఆఫీసర్లు ప్రవీణ్ నాయక్, గౌరీ శంకర్, శ్రీనివాస్, బీట్ ఆఫీసర్ శ్రీధర్; ఉపాధ్యాయులు గణేష్, అశోక్, వరీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారులను ఆక్రమించి ఏర్పాటు చేసిన బోర్డులను తొలగించాలి




**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ పట్టణంలో దుకాణ వ్యాపార యజమానులు రహదారిని ఆక్రమించి ఇరువైపుల వేసిన బోర్డులను తొలగించాలని ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్ వ్యాపార యజమానులకు సూచించారు. బోధన్ పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని రహదారులను ఆక్రమించి ఏర్పాటు చేసిన అడ్వటైజ్‌మెంట్ బోర్డుల వల్ల వాహనదారులకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాటి ని వెంటనే తొలగించాలని అన్నారు. రహదారుల ఆక్రమించి బోర్డులు ఏర్పాటు చేయడం వ్యాపారం చేయడం లాంటివి జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ట్రాఫిక్ సిఐ హెచ్చరించారు.

## ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటాలి : ఎఫ్ఆర్ఒ శ్రీధర్ చారి



**ప్రజాపక్షం/ జన్నారం :** కలమడుగు ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన విద్యార్థులు పోషకుల సమావేశంలో ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఒక మొక్క నాటాలని ఇందన్‌పల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీధర చారి సూచించారు. ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కట్ట రాజమౌళి మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికాహారం అందించి ఆరోగ్యంగా పెరిగేలా చూడాలని, ఉదయం వేళల్లో చదువుకునే అలవాటు పెంచాలని, పదవ తరగతి విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులకు నిత్యం హాజరయ్యేలా తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి అన్నారు. ఎఫ్ఆర్ఒ మాట్లాడుతూ విద్యార్థులు గురువుల పట్ల గౌరవం చూపాలని, అది వారికి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు దారి తీస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ మందమర్రి :** గత కొంతకాలంగా పరిష్కారం కాని కార్మికుల సమస్యలపై మేనేజ్మెంట్ స్పందించకపోవడంతో ఆగస్టు 1న ఉదయం గేట్ మీటింగ్, ధర్నా చేపట్టనున్నట్లు ఏఐటియూసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంతింటి పథకం, పెర్క్స్‌పై ఆదాయ పన్ను బాధ్యతను కంపెనీ భరించాలని, లాభాల్లో 35 శాతం వాటా వంటి ముఖ్య సమస్యలను వప్పటికే స్ట్రక్చర్ సమావేశంలో ప్రస్తావించామన్నారు. సమస్యలు పరిష్కారానికి పోకపోతే మళ్లీ తీవ్ర ఆందోళనల దిశగా పయనిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ భీమనాథుని సుదర్శన్, కంది శ్రీనివాస్, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు, ఏరియా నాయకులు, ఫిట్స్ సెక్రటరీలు, వర్క్‌షాప్ ఫిట్ సెక్రటరి ప్రభాకర్ శర్మ, సేఫ్టీ కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జైనూర్‌లో రూ. 2.70 కోట్లతో వసతి గృహానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/ జైనూర్ :** ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ పథకం కింద మంజూరైన రూ. 2.70 కోట్ల నిధులతో జైనూర్ జీపిఎస్ఎస్ పాఠశాలలో వసతి గృహ నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావ్, తహసీల్దార బీర్ షావ్, ఎంపిడిఒ సుధాకర్, ఎస్ డబ్ల్యూఎఇ శశిదర్, మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం నాణ్యతతో వసతి గృహం నిర్మించాలని వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ముఖిద్, పిఎసిఎస్ చైర్మన్ హన్ను పటేల్, మాజీ వైస్ ఎంపిపి చిర్లే లక్ష్మణ్, నాయకులు మెస్రం అంబాజి, కానక గంగారాం,హెడ్‌మాస్టర్ మధుకర్, పంచాయతీ కార్యదర్శి ఆనంద్ రావ్, పాఠశాల సిబ్బంది, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

ఎంపిడిఓ కోట ప్రసాద్



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కాగజ్‌నగర్ ఎంపిడిఒ కోట ప్రసాద్ సూచించారు. మంగళవారం కాగజ్‌నగర్ మండలంలోని మండల పరిషత్ పాఠశాల పంచశీలనగర్, నజ్రూల్‌నగర్ 1, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నజ్రూల్‌నగర్3 పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం తయారు చేయకపోవడం గమనించి విద్యార్థులు ప్రతీ రోజు మెనూ ప్రకారం భోజనం అందించాలని ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికులకు సూచించారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో చేపట్టిన పాఠశాల మరమ్మతులు పూర్తి చేయకపోవడం వల్ల తరగతి గదుల్లో ఫ్లోరింగ్ లేకుండా మట్టినేల ఉన్నందున దుమ్ముతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించాలని ఉపాధ్యాయులు కోరారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు అమరేందర్ రెడ్డి, కార్యదర్శి అశోక్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి

పుట్టల వద్దకు పోటెత్తిన భక్తులు

ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళలు



**ప్రజాపక్షం/ఎడపల్లి:** శ్రావణ మాసం శుక్ల పక్షంలో వచ్చే పంచమి రోజున నాగుల పంచమి వేడుకలను హిందువులు ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం ఎడపల్లి మండలంలో నాగుల పంచమి వేడుకలను మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే నాగదేవతకు పుట్టలో పాలు పోసేందుకు మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున మండలంలో ఆయా కాలనీలలో వెలసిన పుట్టల వద్దకు పాలు, నైవేద్యంతో బారులు తీరారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ.. శ్రావణ మాసంలో వర్షాలు ప్రారంభమైనందున వర్షాలు ఎక్కువగా కురిసి పాములు ఎక్కువగా సంచరించడం జరుగుతుందని ఈ సమయంలో ప్రజలందరూ సుఖంగా ఉండాలని, కుటుంబ సభ్యులను నాగదేవత కాపాడాలని పుట్టలో పాలు పోసి భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో పుట్టల వద్ద పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వెండి, రాగితో చేసిన నాగ పడగలను పూజించడం వల్ల సర్ప దోషాలు తొలగుతాయని నమ్మకంతో మండలంలోని అన్ని ప్రాంతాలలో భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో పుట్టలో పాలు పోసి పూజలు నిర్వహించారు. అలాగే మిగిలిన పాలతో తమ అన్నతమ్ములకు కండ్లు కడగడం ఆచారంగా వస్తోందని మహిళలు తెలిపారు.

## మంచిర్యాల గురుకులంలో స్పాట్ అడ్మిషన్లు

ఎంపిసి, బైపిసి గ్రూపుల్లో 42 ఖాళీలు

**ప్రజాపక్షం/ మంచిర్యాల :** మంచిర్యాల జిల్లా ముల్కల్ల వద్ద ఉన్న తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో ఇంటర్మీడియెట్ ఎంపిసి, బైపిసి గ్రూపుల్లో ఖాళీల భర్తీకి జూలై 31 స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నారు. ఎంపిసి గ్రూపులో 17 (ఎస్‌సి9, ఎస్‌టి2), బైపిసి గ్రూపులో 25 (ఎస్‌సి16,ఎస్‌టి2, బిసి4,ఒసి2, మైనారిటి1) సీట్లు ఖాళీలు ఉన్నాయి. అర్హులైన అభ్యర్థులు ఉదయం 9 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ముల్కల్లలోని గురుకుల పాఠశాలల్లో హాజరు కావాలని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఉదయం 9 నుండి 1 వరకు నమోదు, అనంతరం మెరిట్ ప్రకటన, మధ్యాహ్నం 2 నుంచి కౌన్సిలింగ్ నిర్వహించి సీట్లు కేటాయిస్తారని వెల్లడించారు. ఒకే ప్రయత్నంలో 2025 మార్చి ఎస్ఎస్‌సి పాసై ఉండాలి. ఆదాయం పట్టణాల్లో రూ. 2 లక్షలు గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.5 లక్షలు మించకూదని, వయసు ఆగస్టు 31 నాటికి 17 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. ఎస్‌సిలకు ఒక సంవత్సరం సడలింపు ఉంటుందని తెలిపారు.

## ఉన్నత విద్యతో భవిష్యత్తు బాగు

బిజెపి నాయకులు రఘునాథ్



**ప్రజాపక్షం/ నస్పూర్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ విద్యార్థులతో సమానంగా రాణించాలంటే ఉన్నత విద్య అవసరమని రఘునాథ్ వెరబెల్లి అన్నారు. మంగళవారం నస్పూర్ తీగల పహాడ్ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ కిట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కేంద్ర ప్రభుత్వం పిఎం శ్రీ పథకం కింద వేల కోట్ల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్రం రమేష్, గాజుల ముఖేష్ గౌడ్, మిట్టపల్లి మొగిలి, కర్రె చక్రి, కాదాసు భీమయ్య, మద్ది సుమన్, చల్లా విక్రమ్, కట్కూరి తిరుపతి, కట్కూరి సతీష్, పులి ప్రవీణ్, కోర నాగార్జున, దూట కిరణ్, మాలోత్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉంది

## ఎన్ని కేసులు పెట్టినా ప్రజల తరుపున పోరాడతాం

-అక్రమంగా కేసులు పెట్టిన కార్యకర్తల

కుటుంబాలను పరామర్శించిన వేముల

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరిచే వరకు ప్రజల పక్షాన ఉండి రాష్ట్ర ప్రభుత్వాని ప్రశ్నిస్తునే ఉంటామని మాజీమంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.ఇటీవల వేల్పూర్‌లో జరిగిన సంఘటనలో కాంగ్రెస ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకులపై పెట్టిన అక్రమ కేసులలో బెయిల్ పోందిన మహేష్,రహమాన్,నితీష్,గంగాధర్,లాలా కుటంభ సభ్యులను ఆయన మంగళ వారం నాడు పరామర్శించారు.ఈ సందర్భంగా వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతు కాంగ్రెస ప్రభుత్వం పెట్టిన కేసులు అక్రమ కేసులని స్పష్టం చేస్తు వీరికి బెయిల్ మంజూరు చేసిందన్నారు.నంగి దేవేంధర్ రెడ్డి అనే కాంగ్రెస నాయకుడుఈ జిల్లాకు చెందిన వ్యక్తికాదని ఆయన మహబుబ్ నగర్ జిల్లాకు చెందిన వాడని అక్కడ నుండి వచ్చి ఇక్కడ వేల్పూర్‌లో నా ఇంటిలోకి వచ్చి దాడి చేశాడని దుయ్యబట్టారు.అలాంటి వ్యక్తిపై హత్యయత్నం కేసు నమోదు చేయకుండా దాడిని అడ్డుకున్న తమ కార్యకర్తలపై హత్యయత్నం కేసులు నమోదు చేయడం శోచనీయం అన్నారు.

## బోధన్‌లో ఘనంగా నాగుల పంచమి

**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ పట్టణంలో నాగుల పంచమి పండగను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సంతన్న నాగమ్మ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టలో పాలు పోశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని శక్కర్ నగర్ శ్రీ కోదండ రామాలయ ప్రాంగణంలోని పాముల పుట్టకు భక్తులు పూజలు నిర్వహించి నాగదేవతకు పాలు పోసి భక్తితో వేడుకున్నారు.

# పులుల దినోత్సవంపై అవగాహన

**ప్రజాపక్షం/ జన్నారం :** జన్నారం మండలంలోని ఇంధన్‌పల్లి రేంజ్ పరిధిలో అంతర్జాతీయ పులుల దినత్సోవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను రేంజ్ ఆఫీసర్ శ్రీధర్ చారి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులులు అడవుల పరిరక్షకులని, వృక్షాలను కాపాడితే ప్రకృతి సమతుల్యతను కాపాడినట్టేనన్నారు. కలమడుగు వివేకానంద పాఠశాలకు మూడు బహుమతులు వచ్చాయని కరెస్పాండెంట్ సతీష్ తెలిపారు. విద్యార్థుల్లో అడవులపై మక్కువ పెంచడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్లు రవి, హనమంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి చైర్మన్ బలరాం నాయక్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/ కాసిపేట :** సింగరేణి చైర్మన్ అండ్ ఎండి ఎన్, బలరాం నాయక్ జన్మదినాన్ని కాసిపేట గనిపై మంగళవారం ఉద్యోగులు హర్షాతిరేకంగా జరిపారు. మేనేజర్ సతీష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎఐటియూసి బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, పిట్ సెక్రటరీ మీనుగు లక్ష్మినారాయణ, ఐఎన్‌టియూసి కేంద్ర ప్రచార కార్యదర్శి బన్న లక్ష్మన్ దాస్ పాల్గొన్నారు. అధికారులు డిప్యూటీ మేనేజర్ వెంకటేష్, అండర్ మేనేజర్ బుక్య సుమన్, సంక్షేమ అధికారి మీర్జా గౌస్ జిషాన్, అలాగే ఉద్యోగ సంఘాల నాయకులు చొల్లంగి శ్రీనివాస్, పర్వతి సురేష్, నాగేశ్వరరావు, రంజిత్, చౌడలింగన్న , అశోక్, శ్రీనివాస్, అబ్దుల్, గణేష్, మహేష్, రఘురామ్, రవి, రాజన్న పాల్గొన్నారు.

# పులుల సంరక్షణే పర్యావరణ సమతుల్యతకు మార్గం

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్:** పులుల సంరక్షణతోనే పర్యావరణ సమతుల్యత సాధ్యమని ఆసిఫాబాద్ అటవీ డివిజన్ అధికారి దేవిదాస్ పేర్కొన్నారు. మంగళవారం అంతర్జాతీయ పులుల దినత్సోవం సందర్భంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్‌లో నిర్వహించిన బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు సాగు వల్ల అటవీ విస్తీర్ణం తగ్గిపోతుందని, అడవులను నరకకుండా ఉంటేనే పులుల సంరక్షణ సాధ్యమవుతుందన్నారు. గిరిజనులకు వెదురుతో వస్తువులు తయారు చేసే నైపుణ్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఆదివాసిలకు అటవీ శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాయబారి సర్కిల్ నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ ఎమ్మెల్యే ఇంటి ముందు, సబ్ జైలు మీదుగా అటవీ కార్యాలయం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ రేంజ్ అధికారి గోవింద్ చంద్ సర్దార్, డిప్యూటి రేంజ్ అధికారులు యోగేష్, ఝూన్సీరాణి, విజయ్ ప్రకాష్, సెక్షన్ అదికారులు మహేందర్, విజయ్, సతీష్, బీట్ అధికారులు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు అన్ని సదుపాయాలపై చర్యలు తీసుకోవాలి

## ప్రతిరోజు అధికారుల పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** ప్రభుత్వ హస్టల్స్‌లో విద్యార్థులకు అన్ని సదుపాయాలు అందిచేలా అధికారుల చర్యలు తీసుకోవాలని హస్టల్స్ అడ్వయిజరి కమిటీ చైర్మన్ మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆదేశించారు.మంగళవారం నాడు ఆయన బాల్కోండ నియోజకవర్గంలోని ప్రభుత్వ ఎస్సీ,బిసి హస్టల్స్‌లపై యన అధికారులతో కలిసి అవగాహన సమావేశం నిర్వహించారు.ఇట్టి సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారి రాజగంగారాం,జిల్లా బ్యాక్‌వర్డ్ కులాల అధికారి గంగాధర్,ఆయా హస్టల్స్ అధికారులు పాల్గోన్నారు.నియోజకవర్గంలో మొత్తం 8 ఎస్సీ,5 బిసి హస్టల్‌లు ఉన్నాయని ఈ హస్టల్స్‌లలో వందలాది మంది నిరుపేద విద్యార్థులు బస చేస్తారని అన్నారు.ఈ సందర్భఃగా వేముల మాట్లాడుతు హస్టల్స్‌లో ఉంటున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలని.ప్రతి విద్యార్థి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని ఆదేశించారు.హస్టల్స్ పరిసర ప్రాంతాలలో ప్రతిరోజు పరిశుబ్రంగా ఉండేలా చర్యలు చెపట్టాలని సూచించారు.ప్రతినిత్యం వారు వినియోగించే మరుగుదోడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని అన్నారు. వాటితో విద్యార్థులు రోగాల భారిన పడకుండా ఉంటారని తెలిపారు.అనంతరం అధికారులను ప్రస్తుతం విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు.8 ఎస్సీ హస్టల్స్‌లలో 800 మంది విద్యార్థులకు గాను 617 విద్యార్థులు అడ్మిషన్ పోందారని,5 బిసి హస్టల్స్‌లలో 504 మంది విద్యార్థులకు గాను 375 మంది ఉన్నారని అధికారులు తెలిపారు.

# గొర్రెలు,మేకలకు వ్యాధి నివారణ టీకాలు



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** మండలంలోని ఓడ్యాట్‌పల్లి గ్రామంలో మండల పశు వైద్యాధికారి ఉమామ సాహెర్ గొర్రెలకు , మేకలను నీలి నాలుక వ్యాధి నివారణ ఉచిత మందులను మంగళవారం అందజేసి మాట్లాడారు. ప్రధానంగా వ్యాధి లక్షణాలు నోరు ముక్కు ద్వారా లాలాజలం కారణం కంటి నుండి స్రావాలు రావటం, అధిక జ్వరం నాలుక నీలి రంగులో మారడం, కుంటితనం వంటి లక్షణాలు కనబడుతాయని తెలిపారు. ఈ వ్యాధి సోకిన జీవాలు మేత మేయకపోవటం నిరసించి పోతాయి తెలిపారు. ఈ వ్యాధి సోకిన జీవాలకు తక్షణమే జీవాలకు తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని భారీ నష్టాన్ని కలిగిస్తుందని తెలిపారు. గొర్రె మేకల పెంపకందారులకు పలురకాలు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది వినీత, వీఎల్ఓ కళ్యాణి, అహ్మద్ బాషా గంగాధర్, సికిందర్ పెంపకందారులు పాల్గొన్నారు.

# నాగపంచమి సందర్భంగా ఆవుపాల పంపిణీ



గోకుల్ గోసేవ సమితి ఆధ్వర్యంలో



ఎడపల్లి మండలంలో

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** గోకుల్ గోసేవ సమితి ఆధ్వర్యంలో నాగపంచమి సందర్భంగా ఆవుపాల పంపిణీ నిర్వహించామని అధ్యక్షులు రామ్మోహన్ తెలిపారు. 94 సెంటర్లలో వివిధ గ్రామాల్లో ఆవు పాలు వితరణ చేశామని, గత మూడు సంవత్సరాల నుంచి ఆవుపాల పంపిణీ నిర్వహించబడుతుందని 1000 లీటర్ల వరకు పంచటం జరిగిందని పెద్దరాంమందిరంలో గోశాలలో నిర్వహించామన్నారు. కార్యక్రమంలో రామ్మోహన్, బాలశేఖర్, శంకర్,శ్రీధర్, సతీష్,రాజశేఖర్,దయాకర్, నగేష్,సంతోష్, రాము, బాల కృష్ణ పాల్గొన్నారు.

ప్రజాపక్షం/ఎడపల్లి: నాగుల పంచమి పండగ సందర్భంగా ఇందూరు గో సేవ సమితి, గోకుల గో సేవ సమితి నిజామాబాద్, పతంజలి యోగా కేంద్రం జాన్కంపేట్ ఆధ్వర్యంలో ఉచిత ఆవుపాల పంపిణీ కొనసాగింది. ఈ మేరకు ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో ఇందూరు గో సేవ సమితి, గోకుల్ గోసేవా సమితి, పతంజలి, పతంజలి యోగా కేంద్రం జాన్కంపేట్ గ్రామంలో సభ్యులు గ్రామస్తులకు ఉచితంగా ఆవు పాలను పంపిణీ చేశారు. నాగుల పంచమి పండగ పురస్కరించుకొని ప్రతీ సంవత్సరం ప్రజలకు ఉచితంగా ఆవుపాలను పంపిణీ చేయడం జరుగుతుందని సభ్యులు పేర్కొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మి నారాయణ కళ్యాణ మహోత్సవం

**ప్రజాపక్షం / ఆర్మూర్ :** మండలంలోని పల్లె (హరిపూర్) గ్రామ విడిసి సహకారంతో హనుమాన్ మందిరం వద్ద మొదటి శ్రావణ సోమవారం సాయంత్రం అమృతధార ఆశ్రమానికి చెందిన శ్రీశ్రీశ్రీ నారాయణ స్వామివారి కుమారుడు హరికృష్ణ పతులు ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి నారాయణ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. నారాయణ స్వామిజి 108 గ్రామాలలో కళ్యాణ మహోత్సవం చేయాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే పల్లె గ్రామంలో 44వ గ్రామంగా ఎంచుకొని ఘనంగా కళ్యాణ మహోత్సవం జరిపించారు. ఇంకా మిగిలిన 64 గ్రామాలలో నిర్వహించాల్సి ఉందని స్వామి వారు తెలిపారు. ఈ మహోత్సవంలో గ్రామస్తులు భక్తులు అందరు కళ్యాణ మహోత్సవాన్ని ఆసక్తిగా తిలకించారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని మా గ్రామంలో నిర్వహించినందుకు స్వామివారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. భక్తులకు ప్రసాదం అందించడానికి ముందుకు వచ్చిన దాతలు ఉపాధ్యాయుడు లింబాద్రి స్వామి జిలేబి దాత, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రామ్‌సన్ సిరా, కమ్మరి ప్రవీణ్ పులిహోర అన్నం భక్తులకు అందించారు. అనంతరం విడిసి ఆధ్వర్యంలో వారికి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పురోహితుడు కిరణ్ కుమార్ పంతులు, పోలీసు రాజేశ్వర్, పి. గోవర్ధన్ స్వామి, విడిసి పెద్ద మనుషులు కోశాధికారి బిల్డర్ శంకర్, చిగుర్ల మల్లేష్, సుంకపక రాజేశ్వర్, అంకమల్ల శంకర్, రామాలయ కమిటి అధ్యక్షుడు రాంపట్ల నర్సయ్య, కోశాధికారి కపిల్, లింబాద్రి గౌడ్, మల్యాల రమేష్, యేన్న బోజేందర్, గ్రామస్తులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



# ఆర్మూర్ బాలికల కళాశాలలో రేపు స్పాట్ అడ్మిషన్స్

**ప్రజాపక్షం / ఆర్మూర్ :** పట్టణంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల కళాశాలలో 202526 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరం బైపిసి, ఎంపిసిలో మిగిలిన ఖాళీ సీట్ల భర్తీకి ఈనెల 31న గురువారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డి. రాగలత తెలిపారు. ఆసక్తిగల అభ్యర్తులు ఒరిజినల్ ధృవపత్రాలు (క్యాస్ట్, ఇన్‌కమ్, డేట్ ఆఫ్ బర్త్, పదవ తరగతి మెమో) తీసుకొని కళాశాలలో హాజరు కావాలని అదేరోజుసాయంత్రం ఎంపికైన అభ్యర్థుల జాబితా ప్రదర్శిస్తామని ఆమె తెలిపారు.

# నవనాథపురం ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షున్ని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం / ఆర్మూర్ :** ఆలూరు మండల కేంద్రంలో ఇటీవలే సందర్శించిన సందర్భంగా ఆర్మూర్ నవనాథపురం ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షుని గా ఎన్నుకోబడిన గంధం చిరంజీవిని మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాల మహనాడు ఆలూరు మండల అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డ అగు క్రాంతిని కూడా సన్మానించారు. అలాగే నూతనంగా ఎన్నుకోబడ్డ టెలిఫోన్ డైరెక్టర్ సింగిడి మోహన్ రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాజేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కల్లెం మోహన్ రెడ్డి, ఎంపిటిసి మల్లేష్, తంబూరి శ్రీనివాస్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో మంగళవారం నాగుల చవితిని పురస్కరించుకొని గ్రామంలోని మహిళలు గ్రామంలో అక్కడక్కడ గల నాగుల పుట్టల వద్దకు వెళ్లి భక్తి శ్రద్ధలతో పుట్టలో పాలు పోశారు. అలాగే గ్రామంలోని గోవింద్ రెడ్డి కాలనీలో గల నాగమ్మ గుడి వద్ద గల పుట్టలో పాలు పోయడానికి అనేక మంది మహిళలు తండోపతండాలుగా తరలివచ్చి నాగమ్మ గుడిలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రజలందరిని చల్లగా చూడాలని కోరుకున్నారు. అలాగే గ్రామంలో వర్షాలు ఎక్కువగా కుర్చీ రైతన్నలకు పంటలు సమృద్ధిగా పండాలని కోరారు.

# ఆవిష్కరణలతో సమాజానికి మేలు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల నిజామాబాద్‌లో మంగళవారం తెలంగాణ ఆవిష్కరణల విభాగం ఆధ్వర్యంలో నూతన ఆవిష్కర్తల పరిచయ కార్యకర్త నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఎప్పటికీ అప్పుడు కొత్తగా వచ్చే ఆవిష్కరణలు సమాజానికి మేలు చేస్తాయని చదువుతో సంబంధం లేకుండా కూడా కొత్త కొత్త ఆలోచనలతో ఎన్నో ఆవిష్కరణలు వస్తున్నాయని వారిని ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఔత్సాహిక విద్యార్థులు వివిధ రకాల ఆవిష్కరణలపై ప్రస్తావించారు. కార్యక్రమంలో శ్రీదేవి, డిఎస్ఓ గంగాకిషన్, కృష్ణరెడ్డి, రమేష్, అనూష, చంద్రశేఖర్, పూర్ణచందర్‌రావు, రామస్వామి, రమేష్‌గౌడ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా ఇన్‌చార్జి మంత్రిని కలిసిన సిపి



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్‌మెంట్, రూరల్ వాటర్ సప్లయి, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, ఇన్‌చార్జి మినిస్టర్ ధనసరి అనసూయ సీతక్కని మంగళవారం ఐడిఓసి కలెక్టర్ ఆఫీస్‌లో మర్యాదపూర్వకంగా నిజామాబాద్ పోలీసుకమిషనర్ పి.సాయిచైతన్య కలిసి పూల మొక్కను అందజేశారు.



# భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు

**ముత్తారం మండలంలో**

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు, అడవి శ్రీరాంపూర్, ముత్తారం,మచ్చుపేట, కేషనపల్లి, ఖమ్మంపల్లి గ్రామాలతో పాటు తదితర గ్రామాల్లో మంగళవారం భక్తులు నాగుల పంచమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఓడేడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్టీ కాలనీలో గల నాగులమ్మ ఆలయం, శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలోని ఆలయంలో తో పాటు ఆయా గ్రామాల్లోని ఆలయాలతో పాటు,పాము పుట్టల వద్ద మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. పుట్టలో పాలు పోసి నైవేద్యంగా సమర్పించారు. ఉపవాస దీక్షలు ఆచరించిన మహిళలు పాము పుట్ట వద్ద తమ మొక్కులను చెల్లించుకున్నారు. అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నాగదేవతను వేడుకున్నారు.

**మల్లాపూర్ మండల కేంద్రం**

ప్రజాపక్షం / మల్లాపూర్ ః మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో నాగుల పంచమి వేడుకలను మంగళవారం భక్తి శ్రద్ధలతో అత్యంత ఘనంగా జరుపుకున్నారు. అనంతరం మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకుని వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు ఉన్నారు.

**సారంగాపూర్ మండలంలో**

ప్రజాపక్షం / సారంగాపూర్ ః జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని ఆయా గ్రామాలతో పాటు పెంబట్ల గ్రామంలో నాగుల పంచమి పండుగ సందర్భంగా మంగళవారం మహిళలు ఉదయం నుండి పుట్టలను పూలతో అలంకరించి, పాలు పోసి, జొన్న ప్యాలాలు, సెనగలు నైవేధ్యంగా సమర్పించారు. కొబ్బరికాయలు కొట్టి నాగదేవతకు మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు చేశారు.

# ఎల్లమ్మ దేవాలయంలో ఒడి బియ్యం ప్రసాద వితరణ

## పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో మంగళవారం నాగుల పంచమి నీ పురస్కరించుకొని ఓడి బియ్యం తో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.మండల కేంద్రంలోని గౌడ కులస్తులు గౌడ సంఘం ఆధ్వర్యంలో యాసాడ మాసంలో పెద్ద సంఖ్యలో ఇంటికి ఓ బోనం తో మహిళలు బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పోచమ్మ తల్లి, రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవార్లకు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. అమ్మవారికి పోసిన ఓడి బియ్యం తో నైవేద్యం సమర్పించి తిరుగువారం నిర్వహించారు. ఎల్లమ్మ తల్లికి ప్రసాదం సమర్పించిన అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కొనసాగించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నేతలు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్,మంద శ్రీనివాస్ గౌడ్, , పొన్నం తిరుపతి గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, కెక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, కొయ్యడ రమేష్ గౌడ్, కరుణాకర్ గౌడ్, మంద శివ గౌడ్, బత్తిని కృష్ణ గౌడ్, ఆ నపురం శ్రీనివాస్ గౌడ్, తోపాటు గౌడ సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ధూపదీప నైవేద్య అర్చక సంఘంపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

## జక్కాపురం నారాయణస్వామి ఆరోపణలు ఖండిస్తున్నాం.



**ప్రజా పక్షం/ వేములవాడ:** రాష్ట్ర ధూపదీప నైవేద్య అర్చక సంఘం అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 6,750 మంది అర్చకుల సంక్షేమం కొసం శ్రమిస్తున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరునగరి వేంకటాద్రి స్వామి పై, రాష్ట్ర అర్చక వెల్ఫేర్ బోర్డు సభ్యుడు జక్కాపురం నారాయణ స్వామి చేసిన ఆరోపణలను ఖండిస్తున్నాం. ఉమ్మడి జిల్లాలోని కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల,పెద్దపల్లి జిల్లాల అధ్యక్షులు స్థానిక కరీంనగర్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం మధ్యాహ్నము నిర్వహించిన సమావేశంలో ఈ ఆరోపణలను తీవ్రంగా కండించడం జరిగింది. ఈనెల 14,15,16 మూడు రోజుల పాటు లోక కళ్యాణార్ధం తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కొరకు ధూపదీపనైవేద్యసంఘం రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చండీ,కుబేర, పాశుపథ యాగం దిగ్విజంగా పూర్తి చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేస్తూ యాగాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమాల్ని జీర్ణించుకోలేని కొందరు అర్చక సమాఖ్య నాయకులు ఏదో విధంగా ధూపదీప నైవేద్యఅర్చక సంఘంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి తిరుక్కోవల్లూరు శ్రీనివాసమూర్తి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి పరాంకుశం రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గొంగళ్ళ రవి కుమార్, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాటిమెట్ల మఠం శివప్రసాద్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు మాధవాచార్య, రాష్ట్ర అధికార ప్రతినిధి వెగ్గళం సంతోష్ శాస్త్రి అన్ని మండలాల అర్చకులు సువర్ణ రాజేందర్ శర్మ వద్దేవరం వేణు, కూర్మామాచలం శ్రీనివాసు కూర్మామాచలం నవీన్ కుమార్, పల్లి ప్రశాంత్ , కూర్మాచలం శ్రవణ్ కుమార్, త్రిదండపాణి శ్రీనివాస్ స్వామి, రేబెల్లి సందీప్, తిరునహరి లక్ష్మీ నారాయణ స్వామి, వాకులాభరణం శ్రీనివాస స్వామి, అల్లం కాశీ ప్రసాద్ పాల్గొన్నారు.

# మానవ జన్మను సార్ధం చేసుకోవాలి

## వాడీ శివాలయంలో అన్నదాన వితరణ, భజన,



**ప్రజాపక్షం/ధర్పల్లి ః** మానవ జన్మ మర్మం తెలుసుకుని ప్రతిఒక్కరూ మానవ జన్మను సార్ధకం చేసుకోవాలని కర్మ ఎవరిని వదిలిపెట్టదని స్వాములు నిర్మల నందగిరి, సత్య నంద పురి, (అప్పస్వామి), శంకర్‌స్వామి ప్రవచనం చేశారు. మంగళవారం వాడీ శివాలయంలో నాలుగ పంచమిని సందర్భంగా జిన్నా లతస్వామి, దేశ్యనాయక్ ఆధ్వర్యంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగులపంచమిని పురస్కరించుకునిపుట్ట వద్ద ఊజలు చేసి అన్నదానం చేశారు. మంచి వారితో స్నేహం చేస్తే మంచి అలవాట్లు వచ్చినట్లు మంచి కర్మలు చేస్తే మంచి ఫలితం వస్తుందన్నారు. కార్యక్రమంలో భక్తులు గంగయ్య, నర్సయ్య, రమేష్, మోహన్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో పుట్టలో పాలు పోసి భక్తిని చాటుకున్న సుహాసినిలు



**ప్రజాపక్షం/జగిత్యాల:** జగిత్యాల జిల్లా ఆలయాలు, పుట్టల వద్ద బారులు తీరిన మహిళలు పాలుపోసి మొక్కులు చెల్లించి నాగపంచమి వేడుకలను ఘనంగా జరుసుకున్నారు. చలి చీమ నుండి చతుర్ముఖ బ్రహ్మ వరకు, రాయి రప్ప, చెట్టుచేమ, వాగువంక, నీరు నిప్పు ఇలా అన్నింటా దైవత్వాన్ని దర్శించే దివ్య సంస్కృతి మనదని పెద్దలు చెబుతుంటారు. జగిత్యాలజిల్లా కేంద్రంలోని తాతమ్మ గుడి సమీపంలో, కాలేజీ, పోచమ్మ గుడి, గాజుల పోచమ్మ గుడి, మార్కండేయ దేవాలయం, ధర్మశాల ఆవరణలో, పుట్టల వద్ద మహిళలు పెద్ద ఎత్తున చేరుకొని పాలు పోసి , బెల్ల పుట్నాలు, పుట్ట వద్ద పేలాలు, కొబ్బరికాయలు కొట్టి, నాగదేవతల పాటలు పాడుతూ, భక్తి శ్రద్దలతో నాగదేవతకు పూజలు చేశారు. నాగుల పంచమి సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఈ కార్యక్రమంలో శ్రీ లలితామాత ఆలయ ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప, ఉటూరి కళ్యాణి, పెద్ది అశ్విని, ఎన్నం మంజుల, రాజ్యలక్ష్మి , చెట్ల జానకి, క్యారంగుల అరుణ, జిలపెల్లి శారద, మాదేశి శిరీష, పద్మారెడ్డి, పెండెం రజిత, జ్యోతి, వెంకటవ్వ, చింతరోజా, రోహిత, మాధురి, వనిత, స్వప్న, గాండ్ల మధురియ, మచ్చ కవిత, దాసరి స్వామి, భాగ్య, దీప. శైలజ, జల, తాగుప్తా, లావణ్య, నాగజ్యోతి, గోపిరాణి, సాత్విక, విజయ, అరుణారెడ్డి సామల్ల కవిత, మనీషా, మాధవి, శోభా వనజ, అర్చన తదితరులు పాలుపోసి భక్తితో మొక్కులు చెల్లించుకున్నారు

**కోరుట్ల పట్టణంలో**



**కోరుట్లః** కోరుట్ల పట్టణంలోని పెద్దమ్మ తల్లి దేవాలయ ఆధ్వర్యంలో నాగు గరుడ పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముదిరాజ్ సంఘం ప్రకాశం రోడ్ వారి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా చేశారు. సుమారుగా 5000మంది మహిళలు భక్తులు పుట్ట వద్దకు చేరుకొని పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తుపాకుల బాజన్న, ఉపాధ్యక్షులు అలువాల రవి, ప్రదాన కార్యదర్శి పాతర్ల సురేష్, కోశాధికారి గుండవేని గంగారెడ్డి, సంఘ నాయకులు అల్వాల శంకర్, పాతర్ల సత్యం, గుండెవేని గోపి, అలవాల శ్రీనివాస్, నేమూరి నరేష్, పాతర్ల హరీష్, వెంకటరెడ్డి, అరవింద్, వెంకటరెడ్డి మురళి, వెంకటరెడ్డి, వెంకటేష్, ఎడ్ల నవీన్, అలువాల రాములు, వెంకటేష్, పొగుల రమేష్ పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలపై అవగాహన




**ప్రజాపక్షం/నిజామాబాద్ :** విద్యార్థి దశ నుంచే సామాజిక బాధ్యత కలిగించేలా ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం అభినందనీయమని ఎంఈఓ అశోక్ అన్నారు. ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో డీఈఓ అశోక్, ట్రస్మా కార్యవర్గం కలిసి ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా విద్యార్థులకు సేవా కార్యక్రమాలపై అవగాహన సోషల్ సర్వీస్ ఫీల్డ్ వర్క్ ప్రాజెక్టుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో జయసింహగౌడ్, సాయి బాబు, గంగాధర్, నర్సింగరావు, అరుణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు

# 60 వసంతాలు వేడుకకు ఎస్.కె.ఎన్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాల



**ప్రజాపక్షం / జగిత్యాల రూరల్ :** శ్రీ కాసుగంటి నారాయణరావు ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల జగిత్యాల ఏర్పడి 60 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థులుగా జగిత్యాల ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే ఎం.సంజయ్ సంజయ్ కుమార్ మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డిని హైదరాబాదులో కలిశారు. ఈ సందర్భంగా కళాశాలకు ఉన్నటువంటి గొప్ప చరిత్రను గత 60 సంవత్సరాలుగా స్థానిక పేద బడుగు వర్గాల విద్యార్థినీ విద్యార్థులకు విద్య దానం చేసి ఎంతో గొప్ప మహనీయులను తయారు చేసిందని ముఖ్యమంత్రికి వివరించారు. కళాశాల ఏర్పడినప్పుడు ప్రిన్సిపాల్ గా గొప్ప విద్యావేత్త డాక్టర్ కొండలరావు ఈ కళాశాలను ప్రారంభించారని తెలిపారు. ఈ కళాశాలలో విద్యను అభ్యసించి పూర్వ విద్యార్థులు దేశ విదేశాల్లో అనేక రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని వైస్ ఛాన్సలర్ విద్యావేత్తలుగా ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్, డాక్టర్లుగా, రాజకీయ నాయకులుగా, పరిశోధకులుగా, విద్యావేత్తలుగా, కవులుగా వ్యాపారవేత్తలుగా, ఎదిగారని అనేక రంగాల్లో ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ నెలలో జరగబోయే కళాశాల 60 వసంతాల ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రిని ఆహ్వానించామని ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే ఎం.సంజయ్ సంజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చాలా ఆనందం వ్యక్తం చేసి సానుకూలంగా స్పందిస్తూ 60 వసంతాల వేడుకలకు తాను వస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కావలసిన మహిళ వసతిగృహం, పురుషుల వసతిగృహం మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్ నూతన కోర్సులను నివేదిక ప్రవేశపెట్టుటకు ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య అరిగెల అశోక్ మాట్లాడుతూ కళాశాల త్వరలో నిర్వహించుకోబోయే కళాశాల 60 వసంతాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రాబోతున్నందున హర్షం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ కళాశాల అభివృద్ధికై కృషి చేస్తున్న జగిత్యాల ఎమ్మెల్యే ఎం.సంజయ్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ కళాశాల సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.




## రేగోడ్‌కు అదనపు బస్సు ప్రారంభం

**ప్రజాపక్షం/రేగోడ్ :** సంగారెడ్డి డిపోకు చెందిన బస్సును రేగోడ్ మీదుగా నారాయణఖేడ్ కు మంగళవారం ప్రారంభించారు అదనంగా ఏర్పాటు చేసిన బస్సును రేగోడ్ మండలంలో కేంద్రంలోని మర్పిల్లి గ్రామం వద్ద రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ఫిరోజ్ ఎఎస్ఐ పెంటయ్య కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గున్న సంగమేశ్వర్ ప్రభాకర్ గుప్తా బస్సును అలంకరించి ప్రారంభించారు మధ్యాహ్నం సమయంలో రేగోడ్‌కు బస్సు సౌకర్యం లేదు అని సంగారెడ్డి డిపో మేనేజర్ సౌకర్యం కల్పి ంచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వీరారెడ్డి, భూమిరెడ్డి, రాములు, దత్తు, రమణ ఉన్నారు

## రేగోడ్‌లో వీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

**ప్రజాపక్షం/రేగోడ్ :** మండలంలో కేంద్రంలోని మంగళవారం నాగుల పచమి సందర్భంగా బసవేశ్వరుని చౌక్ వద్ద వీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం వీరశైవ లింగాయత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బసవేశ్వరుని అడుగుజాడలో నడవాలని అన్నారు ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## త్వరలో ప్రారంభం కానున్న సెంట్రల్ బ్యాంక్

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో గల సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాత బ్రాంచ్ ను గ్రామంలోని మెయిన్ రోడ్డుకు తరలించడం జరుగుతుందని బ్యాంక్ మేనేజర్ కృష్ణ చైతన్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో గత కొద్దిరోజులుగా పాత భవనంలో కొనసాగిన బ్యాంకును నూతన హంగులతో కొత్త భవనంలోకి తరలించడం జరుగుతుందని బ్యాంకు ఖాతా వినియోగదారులు గమనించాలన్నారు. రానున్న రోజుల్లో బ్యాంకు వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మసూద్ అలీ,ప్రసాద్ పాల్గొన్నారు.

## గ్రామాలలో స్వచ్ఛమైన త్రాగు నీటిని అందిస్తాం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (కె) తాండ గ్రామంలో మంగళవారం మిషన్ భగీరథ నీటిపై తాండ ప్రజలకు అవగాహన కల్పించి నీటి పరీక్షలు నిర్వహించామని మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం జరుగుతుందని ప్రజలు మిషన్ భగీరథ నీరును సద్వినియం చేసుకోవాలన్నారు. గ్రామ కార్యదర్శి ప్రేమ, మిషన్ భగీరథ గ్రిడ్ ఎఇ మణికంఠ గౌడ్, జిల్లా ల్యాబ్ అసిస్టెంట్ సామయ్య, హెల్పర్ రామస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ కైలాష్, సుధాకర్ రెడ్డి, వాటర్ మెన్ నరేందర్, రవీందర్, అశోక్, శంకర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలు తరలిపోతుంటే ఎమ్మెల్యే ఏంచేస్తుండు?

### మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు



**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్‌లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు వేరే జిల్లాకు తరలిపోతుంటే ఎమ్మెల్యే రోహిత్‌రావు ఏంచేస్తుండని ప్రజలకు,రైతులకు అన్యాయం జరిగితే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ప్రజలపక్షాన నిలబడి పోరాటం చేస్తామని మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు హెచ్చరించారు. మెదక్ పట్టణంలోని విజయ పాల డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం సంగారెడ్డికి తరలిపోవడాన్ని, రామాయంపేట ఎడిఎ కార్యాలయం తరలిపోడాన్ని మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మెదక్ విజయ పాల డిప్యూటీ కార్యాలయం, రామాయంపేట ఎడిఎ కార్యాలయం తరలిపోతుంటే స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రావు ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు. పాల పాడి పరిశ్రమకు మెదక్ పెట్టిన పేరు రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోము బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రామాయంపేట డివిజన్ కూడా నిలుపుకోని పరిస్థితుల్లో స్థానిక ఎమ్మెల్యే ఉన్నాడని విమర్శించారు. ఇప్పటికైస్థానిక ఎమ్మెల్యే స్పందించి విజయ పాల ఉత్పత్తి డిప్యూటీ కార్యాలయాన్ని తరలించకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, న్యాయవాది జీవన్ రావు, తాజా మాజీ కౌన్సిలర్లు బిమరి కిషోర్, ఆర్‌కె.శ్రీనివాస్, పట్టణ కోకన్వీనర్ లింగారెడ్డి, యువ నాయకులు కాసపురం కిరణ్, స్వామి నాయక్ తదితరులు ఉన్నారు.

## సాగుకు సరిపడా యూరియా ఎరువు సిద్ధం

### రైతులు ఎలాంటి ఆందోళన చెందొద్దు గజ్వేల్ ఎడిఎ బాబు నాయక్



**ప్రజాపక్షం/గజ్వేల్ :** గజ్వేల్ డివిజన్ పరిధిలో సాగుకు సరిపడా యూరియా ఎరువులు సిద్ధంగా ఉన్నట్లు ఎడిఎ బాబు నాయక్ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్‌లో యూరియా పంపిణీ ప్రక్రియను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యవసాయ అధికారుల నేతృత్వంలో యూరియా పంపిణీ జరుగుతోందని, ఇందులో ఎలాంటి అవినీతి, అక్రమాలకు అవకాశం లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రతి రైతుకు యూరియా ఎరువులు అందిస్తామని అన్నారు. ప్రతిరోజు 50 టన్నుల వరకు యూరియాను రైతులకు పంపిణీ చేస్తుండగా, నిబంధనల ప్రకారం తీసుకెళ్లాలని కోరారు. ప్రతి రైతు తప్పనిసరిగా పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలని, సాగు విస్తీర్ణం దృష్టిలో పెట్టుకొని ప్రతి రైతుకు రెండు యూరియా బ్యాగులు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా నిర్దేశించిన ప్రాంతాల్లో ప్రతి రోజు యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని, ఎలాంటి అపోహలు, దుష్ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు. గజ్వేల్ పరిధిలో యూరియా పంపిణీ ప్రక్రియపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సాధించగా, డీలర్లు నిబంధనల ప్రకారం సహకరించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ పెద్దపీట

### ప్రస్తుతం 50 టన్నుల యూరియా ఎరువుల నిల్వలు
### గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్ :** రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ ఏఎంసీ సమావేశ మందిరంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. గజ్వేల్ పరిధిలో ఎలాంటి యూరియా కొరత లేదని, కొందరు పనిగట్టుకొని చేస్తున్న దుష్ప్రచారాన్ని రైతులు నమ్మవద్దని కోరారు. రైతుల ఆర్థికాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రూ రెండు లక్షల పంట రుణ మాఫీ, రైతు భరోసా, పండించిన పంటలు, ధాన్యం కొనుగోలు, సన్నధాన్యానికి బోనస్ తదితర వర్తింప చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అయితే ఖరీఫ్ సాగును దృష్టిలో పెట్టుకొని సాగుకు సరిపడా ఎరువులను సిద్ధం చేయగా, ప్రతిరోజు 50 టన్నుల వరకు యూరియా రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు. అయితే కొందరు డీలర్లు సహకరించడం లేదని తమ దృష్టికి వస్తుందని, అన్నదాత కష్టాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులకు సహకరించి ఎరువుల పంపిణీకి అడ్డంకులు సృష్టించొద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ఏడిఏ బాబు నాయక్, ప్యాక్స్ చైర్మన్ వెంకట్ గౌడ్, మార్కెట్ కమిటీ సెక్రటరీ జాన్ వెస్లీ, ఏఓ నాగరాజు, డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, నర్సింహరెడ్డి, ఉప్పల శ్రీనివాస్ గుప్త, హరినాథ్ గుప్త, మహంకాళి శ్రీనివాస్ గుప్త, డాక్టర్ వహీద్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్‌ను పుష్పగుచ్ఛమిచ్చి కలిసిన ట్రాన్స్పర్స్ ఇన్స్పెక్టర్లు

**ప్రజాఫక్షం/సంగారెడ్డి :** మల్టీ జోన్ II డిప్యూటీ ఐజి తప్సీర్ ఇక్బాల్ ఉత్తర్వుల ప్రకారం ట్రాన్స్ఫర్ అయినటువంటి ఇన్స్పెక్టర్ బాధ్యతలు స్వీకరించిన విజయ్ కృష్ణ, ఇన్స్పెక్టర్ బిడిఎల్ భానూర్, కిరణ్‌కుమార్ ఇన్స్పెక్టర్ స్పెషల్ బ్రాంచ్ సంగారెడ్డి, వెంకట్ రెడ్డి ఇన్స్పెక్టర్ కంగ్టీ సర్కిల్ లు మంగళవారం నాడు జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్‌కు పుష్పగుచ్ఛమిచ్చి మర్యాద పూర్వకంగా కలిసారు.





## కెజిబివిలో ఉచితంగా శానిటరీ ప్యాడ్స్ పంపిణీ

**ప్రజాపక్షం/పాపన్నపేట :** పేద విద్యార్థులకు చేయూతను అందించే ఉద్దేశంతోనే కెజిబివి బాలికలకు శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేస్తున్నామని జీవన్ ఆధార్ సొసైటీ, డాక్టర్ నిహారిక ఫౌండేషన్ ప్రతినిధులు, జెఎసి ఫౌండర్ నిరుపమా, సక్రుబాయ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని కెజిబివి విద్యార్థినిలకు పాపన్నపేటలో 71 మందికి శానిటరీ ప్యా డ్స్ పంపిణీ చేశారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలకు సరిపడ శానిటరీ ప్యాడ్స్‌ను అందించామన్నారు. అనంతరం సెక్రెటరీ సక్రుబాయ్ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కెజిబివి సిబ్బంది పాల్గొన్నారు.



## జోగిపేట, వట్‌పల్లి పోలీసు స్టేషన్ల ఆకస్మిక తనిఖీ

### జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**ప్రజాఫక్షం/ సంగారెడ్డి :** జోగిపేల ,వట్‌పల్లి పోలీసు స్టేషన్లను జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ మంగళవారం నాడు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ పరిశుభ్రత ,స్టేషన్ రికార్డుల మెయింటెన్స్ పరిశీలించారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమిత లిమిట్‌లో ఉండాలని ప్రతి ఫిర్యాదును క్లుప్తంగా విచారణ చేపట్టాలన్నారు. ఇన్వెస్టిగేషన్‌లో ఎలాంటి సందేహాలున్నా ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని ఎస్‌హెచ్‌ఓలకు సూచనలు చేశారు. సిబ్బంది అధికారులు స్టేషన్ హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని దూర ప్రాంతాల నుండి ప్రయాణం ప్రమాదకరమన్నారు. నేరాల నియంత్రణ జరిగిన నేరాలను చేధించడానికి ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాదన్యతను ప్రజలకు వివరిస్తూ స్వచ్ఛందంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చేలా చూడాలని డాబాలు ,పెట్రోల్ పంపులు ,విద్యాసంస్థలలో సిసి కెమెరాల ఏర్పాటు చేసుకునే విదంగా యాజమాన్యాలు సూచించాలన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుకు 24 గంటల్లో పరిష్కారం

**ప్రజాఫక్షం/ కొండాపూర్ :** కొండాపూర్ మండల కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన పిర్యాదును 24 గంటల్లో పరిష్కరిచామని కొండాపూర్ తహసీల్దార్ తెలిపారు. మండల పరిధిలోని మారేపల్లి ప్రభుత్వ పాఠశాల గోడకు కలుపుకొని విద్యుత్ స్థంభం ప్రమాదకరంగా ఉంది. వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ స్థంభం వల్ల పాఠశాలకు ప్రమాదం పొంచి ఉన్నందున పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు ఫర్వీన్ సుల్తానా విద్య కమిటీ చైర్మన్ ప్రమీల విద్యుత్ స్థంబాన్ని తీసీ వేరే చోటికి మార్చాలని సోమవారం జరిగిన ప్రజావాణిలో దరఖాస్తు చేశారు. తక్షణమే స్పందించిన తహసీల్దార్ అశోక్ విద్యుత్ అధికారులతో మాట్లాడి మంగళవారం 24 గంటల లోపు ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్థంబాన్ని వేరే చోటికి మార్పించారు. ఈ విషయమై సహకరించిన అధికారులకు పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయురాలు ఆనందం వ్యక్తం చేశారు.